**8వ రోజు**

**యేసు ప్రభువు పేతురు పడవలోకి అడుగుపెట్టినప్పుడు**

**లూకా 5:1-11**

**కంఠస్థ వాక్యం: లూకా 5:10**

అందుకు యేసు భయపడకుము,

ఇప్పటినుండి నీవు మనుష్యులను పట్టువాడవై యుందువని సీమోనుతో చెప్పెను.

**నేటి సత్యం:** యేసు మనల్ని సిగ్గు పరచడానికి కాదు కానీ, మనల్ని క్షమించడానికి, మార్పు తీసుకురావడానికి మరియు మనల్ని ఉన్నత మార్గములో ముందుకు నడిపించడానికి మనలో దాగి ఉన్న లోపాలను వెలుగులోకి తెస్తారు.

**1. ఇంకా నేను యేసును నా జీవితములోకి ఆహ్వానించాల్సిన విభాగము ఏమిటి?**

⇒ యేసు పేతురు యొక్క సాధారణ జీవితంలోకి – అంటే అతని పని, నిరాశ మరియు ఖాళీ వలల పరిస్థితులలోకి అడుగుపెట్టారు.

⇒ నా జీవితంలో ఏ విభాగమును నేను యేసు ప్రభువును ఆహ్వానించకుండా నా సొంత నియంత్రణలో ఉంచుకుంటున్నాను?

**2. ఆయన పాదాల దగ్గర – నేను ఏమి ఒప్పుకోవాలి?**

⇒ పేతురు యేసు ప్రభువును స్పష్టంగా చూసినప్పుడు, నటించడం ఆపి ఒప్పుకున్నాడు.

⇒ పేతురు ఇలా అన్నాడు: “ప్రభువా, నేను పాపిని.”

⇒ జాగ్రత్తగా ఆలోచించండి: నేను సమర్థించకుండా, దాచకుండా, ఇతరులపై నెట్టకుండా, తప్పించుకోకుండా ఉండాలని దేవుడు చూపిస్తున్న విషయం ఏది?

**3. వల – నేను ఏమి విడిచిపెట్టాలి?**

⇒ పేతురు చివరకు తన వలలను విడిచిపెట్టి యేసును అనుసరించాడు.

⇒ కొన్నిసార్లు మనం ముందుకు సాగలేకపోవడానికి కారణం, మనం ఇంకా ఏదో ఒకదాన్ని గట్టిగా పట్టుకుని ఉండడమే.

⇒ యేసు ప్రభువు నన్ను విడిచిపెట్టమని ఆశిస్తున్నది ఏమిటి?

⇒ ఉదాహరణకు:

హృదయానికి అయినా గాయం , గర్వం, కోపం, ఏదొక చెడు అలవాటు, రహస్య పాపం, భయం, క్షమించకపోవడం, లేదా మరేదైనా

⇒ ప్రార్థన: యేసు ప్రభువా, ఈ రోజు నేను దీనిని వదిలివేస్తున్నాను.

### 4. "నీవు చెప్పావు కాబట్టి..."

⇒ పేతురు ఇలా అన్నాడు: "అయినను నీ మాట చొప్పున వలలు వేతునని ఆయనతో చెప్పెను."

⇒ నిజమైన పశ్చాత్తాపం అనేది వినడం నుండి విధేయత చూపడం వైపు సాగుతుంది.

⇒ దీన్ని ఇప్పుడు మీ జీవితానికి అన్వయించండి:

⇒ "ప్రభువా, నీవు చెప్పావు కాబట్టి, నేను ______________________________ విడిచిపెడ్తున్నాను.

### 5. ఇకపై – ఏమి మారబోతోంది?

⇒ యేసు ప్రభువు పేతురుతో ఇలా అన్నారు: "భయపడకుము; ఇకమీదట..."

⇒ పేతురు గతం వాస్తవమైనదే, కానీ అది అతని భవిష్యత్తును శాసించాల్సిన అవసరం లేదు.

⇒ ఇకమీదట నా జీవితంలో ఏది భిన్నంగా ఉండాలి?

### గుర్తుంచుకోవాల్సిన నాలుగు మాటలు:

1. **దేవునిని ఆహ్వానించండి**

   మీ జీవితంలోని అన్ని విషయాలలో యేసు ప్రభువుకు చోటు ఇవ్వండి.

2. **నిజాయితీగా ఉండండి**

   దాచడం, సమర్థించుకోవడం మరియు నిందించడం మానేయండి.

3. **విడిచిపెట్టండి**

   యేసు ప్రభువు మిమ్మల్ని దేనినైతే వదిలివేయమని అడుగుతున్నారో, దానిని ఆయనకు అప్పగించండి.

4. **అనుసరించండి**

   ఆయన మిమ్మల్ని వేయమని అడుగుతున్న తదుపరి అడుగును వేయండి.